# లోక్ అదాలత్ లో రాజీ పడితే ఇరు వర్గాలు గెలిచినట్లే:

## జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి.




ఇల్లందు ఎన్ 45 న్యూస్ ( వి. నాగేశ్వరరావు)



స్థానిక ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని ఇల్లందు మండల న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ లోక్ అదాలత్ ముఖ్య ఉద్దేశం కక్షిదారులు క్షణికావేశంలో పెట్టుకున్న పోలీస్ కేసులు రాజిపడదగిన, మనోవర్తి , గృహింస , చెక్ బౌన్స్ , ప్రామిసరీ నోటు కేసులు ఇట్టి కేసులలో ఇరువర్గాలు కోర్టుకు వచ్చి రాజి కుదుర్చుకున్నట్లైతే ఇరురవర్గాలు గెలిచినట్లే అవుతుంది. తద్వారా ఎంతో విలువైన కాలాన్ని, డబ్బును ఆదా చేసుకోవచ్చునని, అంతేకాకుండా ఒకసారి లోక్ అదాలత్ లో రాజీ పడినట్లయితే పైకోర్టుకు వెళ్లి అప్పీల్ అవకాశం ఉండదని. కక్షిదారులు గ్రామస్థాయిలో పెద్దమనుషుల సమక్షంలో రాజి చేసుకున్న కేసులలో వారు చేసే అగ్రిమెంట్లకు చట్టబద్ధత ఉండదని. కోర్టు వచ్చి లోక్ అదాలత్ ద్వారా రాజీ పడినట్లయితే చట్టబద్ధత ఉంటుందని , కక్షిదారులు పంతాలకు పోకుండ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలిపినారు. అనంతరం ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జడ్జి చేతుల మీదుగా కక్షిదారులకు మొక్కలు పంపిణీ చేసి విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి తో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాదులు పెద్దూరి వెంకట నరసయ్య, పప్పుల గోపీనాథ్ దంతాల ఆనంద్, ఎస్, వెంకటేశ్వర్లు జూనియర్ న్యాయవాదులు,పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది ,బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమ్మ మాట –అంగన్వాడి బాట




ఇల్లందు ఎన్ 45 న్యూస్ ( వి. నాగేశ్వరరావు) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు అంగన్ వాడి ప్రీ స్కూల్ మెటీరియల్, ప్లే మెటీరియల్స్ ప్రదర్శించారు. ప్రైమరీ స్కూల్ మాదిరిగా అంగన్వాడి కేంద్రల్లో సైతం సమయపాలన పాటిస్తామన్నారు. రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులు ప్రైవేట్ స్కూలుకు వెళ్లకుండా సంపూర్ణ వికాసం,మంచి పోషక విలువలు కలిగిన ఆహారం, మెరుగైన విద్య, ఆటపాటలతో ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా అక్షరాభ్యాసం కార్యక్రమం వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు




ధనలక్ష్మి, మాధవి, ఆశ విమల, ఏఎన్ఎం లు లలిత, మీనా,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల జీతాలు ప్రభుత్వమే చెల్లించాలి –టి యు సి ఐ

## టి యు సిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి





ఇల్లందు (అర్బన్ ఎన్ 45 న్యూస్ దొడ్డ రాజు) టి యు సిఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ (అనుబంధం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం మిట్టపల్లి రాజేందర్ అధ్యక్షతన ఇల్లందు ఎల్లన్న భవనంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వేముల గురునాథం అధ్యక్షులు మిట్టపల్లి రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ, ఈనెల 21 22 తేదీలలో నిజామాబాదులో జరుగు టి యు సి ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో 20 మున్సిపాలిటీలలో 96 శాతం పాపర్టీ ట్యాక్సీ వసూలు చేసిన జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నదన్నారు. అధికారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. మున్సిపాలిటీ ఆదాయాన్ని ప్రభుత్వమే తీసుకుని నేరుగా మున్సిపల్ కార్మికుల జీతాలు ప్రభుత్వమే ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయంపై ప్రభుత్వ ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోవాలన్నారు.దీని మూలాన ప్రభుత్వా ఆదాయం మీధా ప్రభావం ఉండదన్నారు. మున్సిపాలిటీలలో ప్రజలు వ్యాపారులు, చెల్లించే ఇంటి, నీటి పన్నులు కమర్షియల్ ట్యాక్సీ ఎంక్రోచ్మెంట్ టాక్సీలు తదితర ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఇప్పటికే మణుగూరు ఇల్లందు, పాల్వంచ, తదితర మున్సిపాలిటీలలో అధికారులు ఈ జీతాల సమస్య మీదనే వారు ఇబ్బందులు పడుతున్నారు. స్వేచ్ఛగా పనిచేసే అవకాశం లేకుండా ఉంటుందన్నారు. ఈనెల 21, 22 తేదీలలో నిజామాబాదులో జరుగు టి యు సి ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని మున్సిపల్ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో, టి యు సి ఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి మహేష్ రాష్ట్ర కమిటీ సభ్యులు భూలక్ష్మి కుమార్ జిల్లా కమిటీ సభ్యులు, బోయబోతుల వెంకటేశ్వర్లు, సదా, షేక్ రఫీ బండి రాజమ్మ పాల్గొన్నారు.